క్లుప్తంగా

గురుకుల పాఠశాలలో మాక్ పోలింగ్



ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై ప్రిన్సిపాల్ శ్రీలత అవగాహన కల్పించారు. పాఠశాలలో మెస్ లీడర్, సీక్ లీడర్, డార్మెంటరీ లీడర్, స్పోర్ట్స్, డిసిప్లెన్ లీడర్లను ఓటు ద్వారా ఎంపిక చేశారు. ఎలక్షన్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం



ములుగు రూరల్: జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ కమ్యూనిటీ హాల్‌లో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మధుకర్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలన్నారు. రవి, శ్రీనివాస్, మేడి చైతన్య, మహేందర్, సంపత్, హరినాద్, తదితరులు ఉన్నారు.

రేపు మండల స్థాయి క్రీడా పోటీలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల పరిధి ఊరట్టంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 12న స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పాఠశాల పీడీ గడ్డం లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం పాఠశాలలో పీజీ హెచ్ఎం కల్తి శ్రీనివాస్ అధ్యక్షతన ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడల పోటీలపై మండలంలోని పాఠశాలల్లోని పీఈటీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 17, 14 సంవత్సరాల విభాగంలోని పాఠశాలల్లోని బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలిబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఉదయం 9 గంటల వరకు క్రీడాకారులతో హాజరు కావాలన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఐటీడీఏ స్పోర్ట్ అధికారి యాలం ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, విజయ, రాంచందర్, స్వామి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన జీపీఓలు



కన్నాయిగూడెం: ప్రభుత్వం నూతనంగా నియమించిన జీపీఓలు మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం విధుల్లో చేరారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేయగా వారికి బదులుగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీపీఓ వ్యవస్థను తీసుకువచ్చింది. అందులో బాగంగా మండలానికి ఐదుగురు జీపీఓలు ఎండీ కాసీం, గొంది సమ్మయ్య, ధనమ్మ, తోలెం వెంకటనర్సమ్మ, బలరాములును కేటాయించగా వారు విధుల్లో చేరారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

రేగొండ: నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలోని పలు గ్రామాల్లో రూ.14.75 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామం నుంచి కొత్తపల్లె (శె) వరకు రూ.5.25 కోట్లతో నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందన్నారు.

వినతిపత్రం అందజేత

కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గ్రామ సమైఖ్య భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శివమణి గ్రామైఖ్య మహిళలు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 25 సంఘాలు 320 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గది లేకపోవడం ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేకు సభ్యులు తెలిపారు. కాగా, సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే భవనం మంజూరు చేయిస్తానని తెలిపారు. పీఆర్ డీఈ రవికుమార్, తహసీల్దార్లు లక్ష్మీరాజయ్య, శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర రావు, నాయకులు గాజుర్ల అశోక్ ఉన్నారు.

ఏటూరునాగారం: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏపీఓ వసంతరావు



ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



చాకలి ఐలమ్మకు ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా చాకలి ఐలమ్మ వర్ధంతిని ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు పార్టీల నాయకుల, సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద మంత్రి సీతక్క నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చాకలిఐలమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రైతాంగపోరాటానికి స్ఫూర్తిని ఇచ్చిన వీరవనిత అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వెంకటాపురం(ఎం): చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క



ఏటూరునాగారం: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఓ రాజ్‌కుమార్



మంగపేట: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వాజేడులో..



కన్నాయిగూడెంలో..

సమస్యల పరిష్కారంలో విఫలం



అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

- మాజీ ఎంపీ సీతారాంనాయక్

ములుగు రూరల్: సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ పార్లమెంట్ సభ్యుడు అజ్మీరా సీతారాంనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆచరణకు నోచుకొని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మేడారం మహా జాతర పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీరా కృష్ణవేణి నాయక్, భాస్కర్‌రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, గుగులోత్ స్వరూప, రవింద్రాచారి, వెంకట్, కృష్ణాకర్‌రావు, రవీందర్‌రెడ్డి, మద్దినేని తేజరాజు, అల్లె శోభన్, సుధాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, నాగరాజు, మల్లేశ్, ఇమ్మడి రాకేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

ములుగు రూరల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరామ్, రాష్ట్ర నాయకుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 నుంచి 25 వరకు రక్తదాన శిబిరాలు, చిత్రలేఖనం పోటీలు, స్వచ్ఛా భారత్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతరామ్ నాయక్, చింతల పూడి భాస్కర్ రెడ్డి, కృష్ణవేణి నాయక్, పల్లబుచ్చయ్య, స్వరూప తదితరులు ఉన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

వాజేడు: మండలంలోని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బోదెబోయిన సాయి తెలిపారు. బుధవారం పలు హాస్టళ్లను ఆయన సందర్శించి మాట్లాడారు.సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచాలని మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఎస్సీ హాస్టల్ భవనాన్ని మరమ్మతులు చేయాలని కోరారు.

న్యాయం జరిగే వరకూ పోరాడతాం..

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగజ్యోతి



నగదు అందజేస్తున్న నాగజ్యోతి

ములుగు: మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుడు మహేశ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలను రూ.లక్ష 116ను, కింటాన్నర బియ్యం అందించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. భిక్షటన తమ ఉద్దేశ్యం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే చేశామని అన్నారు. మహేష్ ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని అన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం మృతిపై దుష్పచారం చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేశ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్‌కుమార్, నాయకులు వేములపల్లి భిక్షపతి, ఆకుతోట చంద్రమౌళి, విజయరాం నాయక్, సమ్మయ్య, కుమార్, భద్రయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, నగేష్, విజయ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- వైద్యాధికారి యోషిత



వైద్య పరీక్షలు చేస్తున్న యోషిత

వాజేడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి యోషిత అన్నారు. మండల పరిధిలోని అయ్యవారి పేట, రాంపురం గ్రామంలో బుధవారం వైద్య శిబిరాలను నిర్వహించారు. అయ్యవారి పేటలో 40 మంది, రాంపురంలో 30 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. వర్షాకాలంలో వేడిగా ఉన్నప్పుడే ఆహారాన్ని తినాలన్నారు. డెంగీ, మలేరియా రాకుండా జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణు గోపాల కృషణ శ్రీను, అనూష, సంగీత తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



వినతిప్రతం అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ బుధవారం తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని గిరిజనేతరులు ఆక్రమించుకోని క్రయా విక్రయాలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడుముల నిరంజన్, ఉండం రామచంద్ర ప్రసాద్, పూనెం నాగరాజు, కోరం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే..

మొగుళ్లపల్లి: సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే అని తహసీల్దార్ జాలి సునీత, ఎంపీడీఓ గోడిశాల సురేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదే అని, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 10మంది ఉపాధ్యాయులకు శాలువా మెమోంటోతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

మల్హర్: విద్యార్థులకు విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఓ లక్ష్మణ్‌బాబ పురష్కరాలు, ప్రసంశ పత్రాలు అందించారు. మండలంలోని కొయ్యూరు ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎన్ నర్సింహరావు (మల్లారం జిల్లాపరిషత్), ఎన్ బీమేశర్ (రుద్రారం జిల్లాపరిషత్), స్వర్ణలత (తాడిచర్ల జిల్లాపరిషత్), నాగేశ్వర్ (ఎడ్లపల్లి మోడల్ స్కూల్), శైలజ (రుద్రారం పీఏస్), జలజ (పీఎస్ మల్లంపల్లి), శారద (పీఏస్ రుద్రారం), సరకుమారి (పీఏస్ వల్లెకుంట), రమాదేవి (పీఏస్ చిన్నతూండ్ల), అరుణ్‌కుమార్ (పీఏస్, తాడిచర్ల ఎస్సీ కాలనీ), రాకేశ్ (పీఎస్ తాడిచర్ల), సరిత (పీఎస్ గాదంపల్లి) ఉపాధ్యాయులకు ఎంఈఓ షీల్డ్‌లు, ప్రసంశ పత్రాలతో బహూకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డులో స్తంభాలు..



పాఠశాల పక్కన సీసీ రోడ్డులో ఉన్న స్తంభం



గ్రామానికి వెళ్లే దారిలో సీసీ రోడ్డులో ఉన్న స్తంభం

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

వాజేడు: మండల పరిధిలోని అరుణాచలపురంలో సీసీ రోడ్ల మధ్యలోనే స్తంభాలు ఉన్నాయి. రహదారి మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండగా సీసీ రోడ్డును అలానే పోశారు. వాటిని ఎవరు తొలగిస్తారో అర్థం కాని పరిస్థితి. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో రోడ్డు వేసే సమయంలో రోడ్డు మధ్యకు వస్తున్న విద్యుత్ స్తంభాలను తొలగించాల్సి ఉన్నప్పటికీ అలా చేయలేదు. ఆ తరువాత విద్యుత్ శాఖాధికారులు రహదారి పక్కన వేరే స్తంభాలను వేసి విద్యుత్ లైన్ మార్చారు. కాని రహదారి మధ్యలో ఉన్న స్తంభాలను అలానే వదిలేశారు. రహదారికి ఇరువైపులా మొరం సైతం కాంట్రాక్టర్ పోయలేదు. ఆ స్తంభాలను తొలగించకపోవడం, సైడ్ మొరం పోయకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి స్తంభాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తుది ఓటరు జాబితా ప్రదర్శన

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫొటో ఎలక్టోరల్ రూల్స్, పోలింగ్ స్టేషన్ తుది జాబితాను బుధవారం ఎంపీడీఓ శ్రీరామ్మూర్తి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 22446 ఓటర్లు నమోదయినట్లు చెప్పారు. వీరిలో పురుషులు 10967, మహిళల 11479 ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే 46 పోలింగ్ స్టేషన్లు జాబితాను ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మహేందర్, తాడిచర్ల కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు

కాటారం: మండలంలోని ఎంపీటీసీ స్థానాల పరిధిలోని తుది ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలను బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బాబు విడుదల చేశారు. ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు, 51 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 30785 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- ఎంఈఓ తిరుపతి



మాట్లాడుతున్న తిరుపతి

ములుగు రూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి అన్నారు. బుధవారం మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ క్రీడలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటున్నారని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని అన్నారు. ఎస్‌జీఎఫ్ఐ క్రీడా కార్యదర్శి బల్లూరి వేణు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గుండబోయిన మల్లయ్య, వ్యాయమ ఉపాధ్యాయులు మధన్, లక్ష్మణ్, లవనిక, శ్రీదేవి, కళాశాల పీడీ వెంకట్‌రెడ్డి, రజమౌళి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కాటారం: మండలంలోని చిద్నెపల్లిలో మంథెన రాములు, దేవరాంపల్లిలో రమేశ్, రేగులగూడెంలో బాలమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, మండల ఇన్‌చార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గణపురం: మండలంలోని కుందురూపల్లేకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శెట్టి, గొల్లపల్లి గ్రామానికి చెందిన బుచ్చిరాములు మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహ రావు, పీఏసీఈఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకలు తోట శ్రీనివాస్, పెంచాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుకు గుంత



గుడి గుట్టల వద్ద ఉన్న కల్వర్టుకు పడిన గుంత

వెంకటాపురం(కె): మండల పరిధిలోని రామచంద్రాపురం పంచాయతీ గుడి గుట్టల సమీపంలో కల్వర్టుకు బుధవారం గుంత పడింది. స్లబ్ కల్వర్టు కొన్ని రోజు క్రింతం కుంగిపోయింది. కాగా ఈ కల్వర్టుపై నుంచి ఇసుక లారీలు వంద సంఖ్యలో ప్రతీ రోజు వెళ్తుండడంతో కొంత మేరకు కూలి కల్వర్టుకు గుంత పడి ప్రమాదకరంగా మారింది.